క్లుప్తంగా

ఘనంగా అయ్యప్ప జన్మదినోత్సవం



అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు

చీపురుపల్లి: హరిహర పుత్ర అయ్యప్ప స్వామి జన్మదినోత్సవాన్ని స్థానిక శివరాం రోడ్‌లోని ధర్మశాస్త మణికంఠ సన్నిదానంలో సోమవారం వైభవంగా నిర్వహించారు. సన్నిదానం గురుస్వామి క్లాసిక్ రమణ నేతృత్వంలో ఉదయం 9 గంటల నుంచి అయ్యప్పస్వామికి విశేష పూజలు, అభిషేకాలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సన్నిదానం ఆవరణలో భక్తులకు అన్నదానం చేశారు. సన్నిదానం సభ్యులు, బి.జి.పాలెం సర్పంచ్ రమణ, కెల్ల గోపి, సన్ని, సీతారాం, మహేష్, రాధాకృష్ణ, రామకృష్ణ, విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి బొత్స పరామర్శ



రాంబాబు కుటుంబాన్ని పరామర్శిస్తున్న మంత్రి సత్యనారాయణ

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండల మండల మాజీ ఉపాధ్యక్షుడు ముల్లు రాంబాబు భార్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. గరివిడిలోని రాంబాబు నివాసానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సోమవారం వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాంబాబు కుటుంబానికి మంత్రి తన సంతాపం తెలిపారు.

వాహన తనిఖీలు



వాహన తనిఖీలు చేస్తున్న ఎస్ఐ లక్ష్మణరావు

బొండపల్లి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలో జాతీయ రహదారి–26పై ఎస్ఐ కె.లక్ష్మణరావు పోలీస్ సి బ్బందితో కలిసి సోమవారం వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వాహన చోదకులతో ఆయన మాట్లాడు తూ ఎన్నికలు నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనాల్లో పెద్ద ఎత్తున వస్తువు లు,సరుకులు రవాణా చేసేటప్పుడు కచ్చితంగా వాటికి సంబంధించిన పత్రాలు ఉండాలని చెప్పారు. అలాగే పరిమితికి మించి నగదు తీసుకుని వెళ్తే, వాటికి సంబంధించిన పత్రాలు ఉండాలని, లేకుంటే సీజ్ చేస్తామని తెలిపారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం



ఎన్ఎస్ఎస్ వలంటీర్లను అభినందిస్తున్న పీఓ ధర్మారావు

బొండపల్లి: మండలంలోని గొట్లాం గ్రామంలో వారం రోజులుగా విజయనగరం జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ యూనిట్–2 ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమాల శిబిరం సోమవారంతో ముగిసింది. ఎన్ఎస్ఎస్ పీఓ బి.ధర్మారావు మాట్లాడుతూ గ్రామస్తులకు ఆరోగ్య భద్రత, మహిళా సాధికారత, విద్య, ఆరోగ్యం, ఓటు హ క్కు వినియోగం, తదితర అంశాలపై కళాజాత, పాటలు, నృత్యాల ద్వారా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు అవగాహన కల్పించడంతో పాటు పలు సేవాకార్యక్రమాలు చేశారని చెప్పారు. శిబిరంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లను ఆయన అభినందించారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న చంద్రశేఖర్

గంట్యాడ: మండలంలోని రావివలస గ్రామంలో మారుతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పేదల కు సోమవారం బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశా రు.ఈసందర్భంగా మారుతీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ పేదలకు సహాయం అందించడంలోనే నిజమైన సంతృప్తి ఉంటుందన్నారు. వృద్ధులైన తల్లిదండ్రులను పిల్లలు ప్రేమగా చూసుకోవాలని, వారిపై కోప్పడడం , తిట్టడం చేయకూడదన్నారు. తులసీరామ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గెలుపే ధ్యేయంగా పని చేయాలి



మాట్లాడుతున్న మంత్రి బొత్స సత్యనారాయణ, వేదికపై ఎమ్మెల్యే శ్రీనివాసరావు తదితరులు

- వైఎస్సార్‌సీపీ గెలుపు చారిత్రక అవసరం
- మోసాలకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబునాయుడు
- ప్రతిపక్షాలు,ఎల్లో మీడియా దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి
- పార్టీ కోసం పనిచేసే నాయకులకు తగిన గుర్తింపు
- వైఎస్సార్‌సీపీ కొత్తవలస మండల విస్తృతస్థాయి సమావేశంలో మంత్రి బొత్స సత్యనారాయణ

కొత్తవలస: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే ధ్యేయంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పని చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సూచించా రు. మండలంలోని అర్థన్నపాలెంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు క్యాంపు ఆఫీస్ వద్ద మండల వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశం ఎమ్మెల్యే అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. మంత్రి బొత్స మాట్లాడుతూ ఈ ఎన్నికలు పేదలకు, పెత్తందారులకు మధ్య జరుగుతున్నాయని, పేదల పక్షాన నిలిచిన వైఎస్సార్‌సీపీ విజయం చారిత్రక అవసరమని అన్నారు. సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇస్తే కట్టుబడి ఉండే వ్యక్తి అని, 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశారని చెప్పారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మోసా లు, వంచనకు కేరాఫ్ అడ్రస్ అని, 2014 ఎన్నికల్లో 600 హామీలు ఇచ్చి, వాటిని అమలు చేయకుండా అన్ని వర్గాలను మోసం చేశారని ఈ విషయాన్ని ప్రజలకు గుర్తుచేయాలని, అలాగే వైఎ స్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని, అభివృద్ధిని వివరించాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. వైఎస్సార్‌సీపీ విశాఖపట్నం పార్ల మెంట్ అభ్యర్థిగా తన భార్య ఝాన్సీ లక్ష్మి, ఎస్.కోట ఎమ్మెల్యే అభ్యర్థిగా కడుబండి శ్రీనివాసరావు పోటీ చేయనున్నారని, వీరిని అఖండ మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. విశాఖ పార్ల మెం ట్ అభ్యర్థి గెలుపులో ఎస్.కోట నియోజకవర్గానిదే కీలక పాత్ర అని అన్నారు. ఎస్.కోటలో పార్టీ గెలిస్తే విశాఖపట్నం ఎంపీ గెలిచినట్లేన్నారు. పార్టీలో నాయకుల మధ్య ఎక్కడైనా చిన్నచిన్న విభేదాలు ఉంటే పక్కన పెట్టి సర్దుకు పోయి, కలిసి పనిచేయాలని సూచించారు.1995లో సెంట్రల్ బ్యాంకు చైర్మన్ పద వి చేపట్టిన నాటి నుంచి ఈ ప్రాంత అభివృద్ధికి తనవంతు కృషి చేస్తూనే ఉన్నానన్నారు. మండలాలను క్లస్టర్ వారీగా విభజించి ముఖ్యమైన వ్యక్తులకు బాధ్యతలను అప్పజెప్పి బుధవారం నుంచి ప్రచారాన్ని ముమ్మరం చేయాలని ఎమ్మెల్యే కడుబండికి దిశా నిర్దేశం చేశారు

అవినీత రహిత పాలన అందించాం

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో అవినీతి రహిత సంక్షేమ పాలన సాగిందని, పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతీ కుటుంబానికి జరిగిన మేలును నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి వివరించి, వారి మద్దతు కోరాలని సూచించారు. ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు, మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు మాట్లాడుతూ విశాఖపట్నం ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మిని, ఎస్.కోట ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావును అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నకు బహుమతిగా ఇద్దామన్నారు. డీసీబీసీ చైర్మన్ వేచలపు చిన్నరామునాయుడు, కొత్తవలస, ఎల్.కోట ఎంపీపీలు నీలంశెట్టి గోపమ్మ,గేదెల శ్రీనివాసరావు, జెడ్పీటీసీలు నెక్కల శ్రీదేవి, తూర్పాటి వరలక్ష్మి, వెంకటలక్ష్మి, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు ఒబ్బిన నాయుడు, గుమ్మడి సత్యనారాయణ, సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,గృహ సారథులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన వైఎస్సార్‌సీపీ నాయకులు

అన్ని వర్గాలకూ అండగా నిలిచాం



నీలకంఠరాజపురంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కడుబండి, నాయకులు

- గ్రామసందర్శనలో ఎమ్మెల్యే కడుబండి

వేపాడ: పేద, బడుగు, బలహీన వర్గాలు, మహిళలు, రైతులు, విద్యార్థులు ఇలా.. ప్రతి ఒక్కరి సంక్షేమం, అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అండగా నిలిచిందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని నీలకంఠరాజపురంలో సోమవారం సాయంత్రం గ్రామ సం దర్శన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మె ల్యేకు డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, ఏఎంసీ చైర్ పర్సన్ మూకల కస్తూకి, స్థానిక నాయకులు, మహిళలు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే గ్రామంలో పర్యటించి ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నిలక సమయంలో ఇచ్చిన హామీలన్నీ సీఎం వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి అమలు చేశారన్నారు. దళారులు, మధ్యవర్తులు, సిఫార్సులు లేకుండా అర్హులకు ఇంటి వద్దకే పథకాలు అందించిన ఘనత సీఎం జగనదేనని అన్నా రు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలన్నీ ప్రజల ముంగిటకే అందిస్తున్నామని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధాన్యత ఇస్తూ పాలన సాగించిన సీఎం జగనన్నను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఎంపీపీ సత్యవంతుడు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నిరు జోగి వెంకటరావు, మండల జేసీఎస్ కన్వీనర్ బోజంకి శ్రీను, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

వేపాడ: ఎన్నికల కోడ్ అమలులో ఉందని, నిబంధనలు అతిక్రమించే వారిపై చర్యలు తప్పవని శృంగవరపుకోట రూరల్ సీఐ హెచ్.ఉపేంద్ర అన్నారు. మండ లంలోని సోంపురంలో యువత, గ్రామస్తులకు ఎన్నికల కోడ్‌పై సోమవారం సాయంత్రం అవగాహన కల్పించారు. సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహణకు ప్రజలంతా సహకరించాలని కోరారు. గొడవులకు దూరంగా ఉండాలని, కేసుల్లో ఇరుక్కుని జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు.స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. ఆయన వెంట వల్లంపూడి ఎస్ఐ రాజేష్ ఉన్నారు.



సోంపురంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్.కోట రూరల్ సీఐ ఉపేంద్ర

అలాగే వేపాడలోఎస్ఐ రాజేష్ గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

టికెట్ ఇస్తేనే ఊరుకునేది..

- గొంప దెబ్బకు దిగొచ్చిన అధిష్టానం
- టికెట్ ఇవ్వాలంటూ పట్టుబట్టిన అనుచరవర్గం
- బీ–ఫారం కోసం చివరినిమిషం వరకు వేచిచూడాలని సూచన

శృంగవరపుకోట: ఎస్.కోట టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గొంప కృష్ణ తిరుగుబాటును చల్లార్చేందుకు అధిష్టానం దిగొచ్చింది. చంద్రబాబు తన దూతగా యార్లగడ్డ మురళీకృష్ణను ఎస్.కోటకు సోమవారం పంపించారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 5 గంటల వరకు రెబల్ అభ్యర్థి గొంప కృష్ణ, ఆయన వర్గీయులతో మంతనాలు జరిపారు. టికెట్ ఇవ్వాల్సిందేనంటూ గొంప అనుచరులు పట్టుబట్టారు. లేదంటే ఇండిపెండెంట్‌గా బరిలో దిగుతామని తేల్చిచెప్పారు. పార్టీకి నష్టం చేసే కార్యక్రమాలు చేయొద్దని, ఇంకా బీ–ఫారం ఇవ్వనందున చివరి నిముషం వరకూ ఏమైనా జరగొచ్చని, వేచి చూడాలంటూ యార్లగడ్డ చెప్పినట్టు సమాచారం. సమావేశంలో గొంప కృష్ణతో పాటు గొంప వెంకటరావు, గొరపల్లి రాము, రాయవరపు చంద్రశేఖర్, జుత్తాడ రామసత్యం, లగుడు రవి, రెడ్డి పైడిబాబు, గుమ్మడి భారతి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవార్ల జాతర



గజపతినగరం రూరల్: మరుపల్లిలో ఎల్లమ్మ తల్లి సిరిమాను ఊరేగింపును తిలకిస్తున్న భక్తులు



గజపతినగరం రూరల్: ఎల్లమ్మ తల్లి దర్శనానికి బారులు తీరిన భక్తులు



వేపాడ: సోంపురంలోని ముత్యాలమ్మ తీర్థంలో మహిళల కోలాటం



వేపాడ: సోంపురంలో గుర్రాల పరుగు ప్రదర్శన



గజపతినగరం రూరల్: మరుపల్లిలో పూజలందుకుంటున్న ఎల్లమ్మతల్లి



జామి: జె.డి.వలసలో పూజలందుకుంటున్న బంగారమ్మతల్లి

గజపతినగరం రూరల్: మండలంలోని మరుపల్లి గ్రామంలో ఎల్లారమ్మ తల్లి జాతరను గ్రామస్తులు సోమవా రం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి సత్యం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ స్తులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మ వారిని దర్శించుకున్నారు. సాయంత్రం గ్రామంలోని శివాలయం ప్రాంతంలో ఎల్లమ్మతల్లి సిరిమానోత్సవం కనుల పండువగా సాగింది. పూజారి సత్యం సిరిమానును అధిరోహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది.

సోపురంలో ముత్యాలమ్మ తీర్థం

వేపాడ: మండలంలోని సోంపురంలో గ్రామదేవత ముత్యాలమ్మతల్లి తీర్థం సోమవారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. తీర్థం సందర్భంగా ఏర్పాటు చేసిన మ హిళల కోలాటం భక్తులను ఆకట్టుకుంది. అలాగే సాయంత్రం గుర్రాల పరుగు ప్రదర్శన పోటీలు నిర్వహించారు. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలకు చెందిన12 గుర్రాలు ఈ పోటీల్లో పాల్గొ న్నాయి. వరుస నాలుగు స్థానాల్లో నిలిచిన గుర్రాలకు సంబంధించిన యజమానులకు నిర్వాహకులు నగ దు బహుమతులు అందజేశారు.

జె.డి.వలసలో బంగారమ్మతల్లి తీర్థం

జామి: మండలంలోని జె.డి.వలసలో గ్రామదేవత బంగారమ్మతల్లి తీర్థం సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు ఉదయం నుంచే అమ్మవారిని దర్శించుకున్నారు. సామూహిక కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద మధ్యాహ్నం భారీ అన్నదానం చేశారు. తీర్థం సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

వివేకానంద జీవితం స్ఫూర్తిదాయకం



విద్యార్థినులకు వివేకానంద జీవిత చరిత్ర పుస్తకాలను అందజేస్తున్న మోక్ష విద్య యోగమందిర్ సంస్థ సభ్యులు

శృంగవరపుకోట: స్వామి వివేకానంద జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని స్థానిక మోక్ష విద్య యోగ మందిర్ అధ్యక్షుడు ఎస్.ధార్రాజు అన్నారు. స్థానిక గిరిజన సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహంలో 'స్వామి వివేకానంద జీవిత సందేశం' అనే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానందను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సంస్థ కార్యదర్శి ఎస్.కోటేశ్వరరావు, సలహాదారు టి.అప్పారావు, సభ్యులు టి.శ్రీహరి, టి.కృష్ణ తదతరులు వివేకానంద జీవిత విశేషాలను వివరించారు. అనంతరం విద్యార్థినులకు స్వామి వివేకానంద జీవిత సందేశం పుస్తకాలను అందజేశారు. హెచ్‌డబ్ల్యూఓ కుసుమ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

బొండపల్లి: మండలంలోని కిందాం అగ్రహారం గ్రామంలోని రాయిబంద చెరువులో చేపడుతున్న ఉపాధి పనులను ఎంపీడీఓ ఎస్.హరి హరరావు సోమవారం పరిశీలించారు. వేతనదారుల మస్తర్ల సీట్లను తనిఖీ చేశారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం 6 గంటలకు పని ప్రారంభించి 10: 30లోగా ముగించాలని వేతనదారులకు సూచించారు. ఒకరి జాబ్ కార్డుపై వేరొకరు పనికి హాజరయ్యే వారిని గుర్తించి వారిని గుర్తించి పనులకు రాకుండా చూడాలని, పని ప్రదేశంలో తాగు నీరు, నీడ కోసం టెంట్లు అందుబాటులో ఉంచాలని ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ డి.వెంకటరమణ ఉన్నారు.

రూపురేఖలు మారాయ్...

- అభివృద్ధి పథంలో గొల్లలవలస సచివాలయ పరిధి గ్రామాలు
- రూ.4.36 కోట్లతో ప్రభుత్వ భవనాలు, బీటీరోడ్ల నిర్మాణం
- పథకాల రూపంలో ప్రత్యక్షంగా ప్రజలకు చేకూరిన లబ్ధి రూ. 22 కోట్లు
- నాన్ డీబీటీ విధానంలో ప్రజలకు కలిగిన లబ్ధి రూ.7.62 కోట్లు
- రూ.47 లక్షలతో పాఠశాలల్లో నాడు–నేడు పనులు
- రూ.19.50 లక్షలతో సీసీరోడ్లు, కాలువల నిర్మాణం



గొల్లలవలసలో నిర్మించిన వెల్ నెస్ సెంటర్ భవనం



గొల్లలవలస సచివాలయ భవనం



గొల్లలవలస రైతుభరోసా కేంద్రం



సిరిదేవిపురం నుంచి గరివిడి మండలం గొట్నంది వరకు నిర్మించిన తారు రోడ్డు



యాడిక గ్రామంలోని ఓ వీధిలో నిర్మించిన సిమెంట్ రోడ్డు



యాడిక గ్రామంలో నిర్మించిన మురుగునీటి కాలువ



నాడు–నేడులో భాగంగా అభివృద్ధి చెందిన రాచపేట ప్రాథమిక పాఠశాల



రాచపేట ప్రాథమిక పాఠశాలలో నిర్మించిన మరుగుదొడ్లు, వంట షెడ్

మెరకముడిదాం: మండలంలోని గొల్లలవలస సచివాలయం పరిధి గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయి. గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోక, సమస్యలతో సతమతమయ్యేవారిమని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తమ గ్రామాల రూపురేఖలే మారిపోయాయని స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు ప్రజలు చెబుతున్నారు. గొల్లలవలస సచివాలయం పరిధిలో గొల్ల లవలసతో పాటు యాడిక, సిరిదేవిపురం పంచాయతీలు ఉన్నాయి. గొల్లలవలస పంచాయతీలో గొల్లలవలస, రాచపేట, మిరాచపేట, పైలపేట గ్రామాలతో పాటు యాడిక, సిరిదేవిపురం పంచాయతీలను ఒక సచివాలయంలో పరిధిలోకి ప్రభుత్వం తీసుకువచ్చింది. పరిపాలనలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన సంస్కరణలకు తోడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ప్రత్యేక చొరవతో ఈ సచివాలయం పరిధి గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపడ్డాయి. వివిధ పథకాలకు సంబంధించి ప్రత్యక్ష నగదు బదిలీ విధానంలో సచివాలయం పరిధిలోని ప్రజల ఖాతాల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అయిదేళ్లలో రూ.22,55,57,514 జమచేసింది. గొల్లలవలసలో రూ.43.60 లక్షలతో సచివాలయ భవనాన్ని, రూ.23.94 లక్షలతో రైతుభరోసా కేంద్రం భవనం , రూ.20.80 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని నిర్మించారు. రూ.1.25 కోట్లతో సిరిదేవిపురం నుంచి గరివిడి మండలం గొట్నంది గ్రామం వరకు తారురోడ్డు నిర్మించారు. గొల్లలవలస నుంచి రాజాం మండలం బొమ్మినాయుడువలసకు రూ. 50 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మించారు. రాచపేట నుంచి సిరిదేవిపురం వరకు రూ.1.50 కోట్లతో తారు రోడ్డు నిర్మాణపనులను చేపడుతున్నారు. మన బడి నాడు–నేడులో భాగంగా సిరిదేవిపురం ప్రాథమికపాఠశాలలో రూ. 8 లక్షలతో, యాడిక గ్రామ ప్రాథమిక పాఠశాలలో రూ. 24 లక్షలతో, రాచపేట ప్రాథమికపాఠశాలలో రూ.15 లక్షలతో అభివృద్ధి పనులు చేయడంతో పాటు విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించారు. యాడిక గ్రామంలో రూ.11. 50 లక్షలతో సీసీ కాలువలు, రూ.8 లక్షలతో సీసీ రోడ్డు, యాడిక నుంచి గరివిడి మండలం ఆవగూడెం గ్రామానికి రూ. 4.50 లక్షలతో గ్రావెల్ రోడ్డు నిర్మించారు.